# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT
9948686969
9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 650 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 శుక్రవారం 06 జూన్ 2025

DIGITAL EDITION


## పర్యావరణ పరిరక్షణ కై కృషి.



ప్రజా గొంతుక డెస్క్ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఢీల్లీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 200 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు.మోడీ తన ప్రసంగంలో భారత పౌరులు, దేశాలు ఒక్కటై పర్యావరణ పరిరక్షణ కోసం కృషిని మరింత ఉత్తేజపరచాలని కోరారు. అలాగే భారతదేశ సాంస్కృతిక సంప్రదాయాలలో రూపుదిద్దుకున్న పర్యావరణ సమతుల్యత యొక్క ప్రాముఖ్యతను పునరుద్ఘాటించారు. ఈ సంవత్సరం పర్యావరణ దినోత్సవ థీమ్ గా ఉన్న ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేందుకు భారత దేశంలో కొనసాగుతున్న చొరవలను ప్రధాని మోడీ ప్రశంసించారు. అంతకు ముందు ప్రధాని మోడీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని భగవాన్ మహావీర్ వనస్థలి పార్క్‌లో నేను ఒక మొక్కను నాటారు. ఈ సందర్భంగా దేశ పౌరులు వారి తల్లి పేరు మీద ఒక మొక్కను నాటడంతో పాటు దాని పెంపకం పై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ప్రధాని పిలుపునిచ్చారు.

## తత్కాల్ టికెట్ బుకింగ్‌లో కీలకమార్పు

ప్రజా గొంతుక డెస్క్ భారతీయ రైల్వే నుంచి బిగ్ అప్‌డేట్ ఇది. ముఖ్యంగా తత్కాల్ టికెట్ బుకింగ్ విషయంలో కీలకమైన మార్పులు చేసింది భారతీయ రైల్వే. తత్కాల్ టికెట్ల బుకింగ్‌లో జరుగుతున్న మోసాలు అరికట్టేందుకు వెబ్‌సైట్‌ల కీలక మార్పులు చేసింది. తత్కాల్ టికెట్ బుకింగ్ చేసేటప్పుడు సాధారణంగా హ్యాంగింగ్, వేగం తగ్గడం, టికెట్ వెయిటింగ్ లిస్ట్ వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. ముఖ్యంగా మోసాలు అరికట్టేందుకు తత్కాల్ టికెట్ బుకింగ్‌కు ఈ ఆధార్ తప్పనిసరి చేసింది. త్వరలో ఈ కొత్త రూల్ అమల్లోకి రానుంది. దీనివల్ల రైల్వే ప్రయాణీకుడు ఎవరనేది కచ్చితంగా గుర్తించేందుకు సాధ్యమౌతుంది. ప్రయాణీకులు మొబైల్ నెంబర్‌ను ఆధార్‌తో లింక్ చేసుండాలి. టికెట్ బుక్ చేసేటప్పుడు మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీతో ధృవీకరించుకోవాలి. ఐఆర్సీటీసీ వెబ్‌సైట్‌లో ఓటీపీ నమోదు చేయాలి.ఐఆర్సీటీసీ ప్లాట్‌ఫామ్‌లో 50 ప్రొపైల్స్ సృష్టించేందుకు ఏజెంట్లు నకిలీ మెయిల్ ఐడీలు ఉపయోగిస్తున్నారు. ఇకపై ఈ తరహా మోసాలు చెల్లవు.






## మేము చెట్లు నరకం.. పెంచుతాం

ప్రజా గొంతుక డెస్క్ పర్యావరణాన్ని కాపాడటంలో దేశానికే ఆదర్శంగా ఏపీని తీర్చిదిద్దుతాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఏడీసీఎల్ పార్కులో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి మొక్కలు నాటారు. సభా వేదిక వద్ద పర్యావరణ పరిరక్షణ నిమిత్తం కాలుష్య మండలి ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ప్రమాదం నుంచి బయటపడేందుకు ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలి'అని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. నా మనసుకు దగ్గరగా పర్యావరణ శాఖ'గత ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో వస్తున్నాడంటే కింద రోడ్ల పక్కనున్న చెట్లు నరికేసేవారు. మేం పర్యటనలకు వస్తుంటే ఎక్కడైనా చెట్లు నరుకుతున్నారా? చెట్లు పెంచడం మన బాధ్యత... నరకడం దుర్మార్గం. కొన్ని దేశాల్లో చెట్లు నరికితే జైళ్లలో పెడతారు. ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లు నరక్కూడదు'అని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు.



## తప్పుడు కేసు ఆ సీఐని వదిలిపెట్టను

ప్రజా గొంతుక డెస్క్ వెన్నుపోటు దినం కార్యక్రమానికి వెళ్తున్న నన్ను పట్టాభిపురం సీఐ అడ్డుకున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సీఐకి మంత్రి లోకేష్ సపోర్ట్ చేశారని.. బెదిరించి, భయపెట్టాలని చూశారన్నారు. “లోకేష్ బంధువని సీఐ పొగరు, తలబిరుసుతో మాట్లాడారు. కేసులకు నేను భయపడను డోంట్ కేర్‌న్యాయస్థానంలో తేల్చుకుంటా. సీఐని వదిలిపెట్టేది లేదు.


## మృతదేహాలను చూసి తట్టుకోలేకపోయా

ప్రజా గొంతుక డెస్క్ తొక్కిసలాట ఘటన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ను తీవ్రంగా కదిలించింది. దుర్ఘటన చోటు చేసుకున్న తరువాత ఆయన హుటాహుటిన బౌరింగ్ ఆసుపత్రికి వెళ్లారు. బాధిత కుటుంబాలతో మాట్లాడారు. ఆ సమయంలో ఆయన కన్నీరు పెట్టుకున్నారు. 11 మంది మృతదేహాలను కళ్లారా చూశానని, తట్టుకోలేకపోయానని, చనిపోయిన వారిలో 15 సంవత్సరాల వయస్సున్న పిల్లలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## మళ్లీ దద్దరిల్లిన దండకారణ్యం..

## మావోయిస్టు పార్టీ అగ్రనేత సుధాకర్ మృతి

ప్రజా గొంతుక డెస్క్ ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో గురువారం (జూన్ 5) మారోమారు భద్రతా దళాలు ఎన్‌కౌంటర్ నిర్వహించాయి. ఈ దాడిలో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ మృతి చెందారు.ఆయనపై రూ.40 లక్షల రివార్డు ఉంది. ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరంకి చెందిన సుధాకర్ అలియాస్ సింహాచలం.. 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో కీలకంగా పని చేస్తున్నారు. బీజాపూర్ జాతీయపార్కు వద్ద సీనియర్ నక్సల్ క్యాడర్లు ఉన్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. అనంతరం గురువారం ఉదయం ఈ ఆపరేషన్ జరిగింది. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ , స్పెషల్ టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించింది. ఉమ్మడి దళాలు, నక్సల్స్ మధ్య కాల్పులు జరిగాయి.



## ఉద్యోగులకు డబుల్ ధమాకా

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. రెండు డీఏలు ఇచ్చేందుకు అంగీకరించింది. ఈ మధ్యాహ్నం నుంచి సుదీర్ఘంగా సమావేశమైన మంత్రివర్గంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యపై చర్చించారు.అందులో ఉద్యోగుల సమస్యలు, వారి డిమాండ్లపై చాలా సమయం చర్చించారు. ఇలా చర్చించిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు ఇవ్వాలని నిర్ణయించారు. ఒక డీఏ ఇప్పుడు ఇవ్వాలని, మరో డీఏ ఆరు నెలల తర్వాత ఇవ్వబోతున్నారు. మిగతా డిమాండ్లపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ అందించిన నివేదిక ఆధారంగా చర్చించారు. ఆరోగ్య భద్రత, పెండింగ్ బిల్లుల విషయంలో కార్యాచరణ త్వరలోనే ప్రకటించనున్నారు. పెండింగ్ బిల్లులకు ప్రతినెలా రూ.700 కోట్లు కేటాయిస్తామన్నారు.



# విద్య హక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులను నియమించాలని

కేటి దొడ్డి మండల యువ నాయకులు గాజుల కృష్ణ రెడ్డి డిమాండ్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 5 (ప్రజా గొంతుక):




జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండల యువ నాయకులు గాజుల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంతరెడ్డి తెలంగాణ రాష్ట్రంలో అలాగే మా ప్రభుత్వ పాఠశాలలో 2025-2026 విద్య సంవత్సరం ప్రారంభం నుండే అవసరమైన ఉపాధ్యాయులను నియమించండి ఎంపీపీ ఎస్ మరియు జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తగిన టీచర్లు లేక చాలామంది పిల్లలు విద్య నైపుణ్యం కోల్పోయే పరిస్థితి ఉందన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం కు ప్రాధాన్యత ఇవ్వాలని గాజుల కృష్ణ రెడ్డి కోరారు. తల్లిదండ్రులతో సంతకాల సేకరణ చేశారు సి ఆర్ పి ఎఫ్ కో..కన్వీనర్ గోవిందు, సభ్యులు , ప్రహ్లాద్ నాయుడు,కె.గోపాల్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు కార్తీక్, నారం రంగస్వా మి,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘన నివాళులు అర్పించిన బండారీ గంగాధర్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 5 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామ పంచాయితీకి ఉపసర్పంచిగా తన అపారమైన సేవలను అందించి మంచి పేరుతో మారుమూలంగా నిలిచిన మాజీ ఉపసర్పంచ్ నాయిని దామోదర్ రెడ్డి బుధవారం రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది.వారి కుటుంబం పట్ల ప్రగడ సహానుభూతి వ్యక్తం చేసి వారి యొక్క ఫాతిమా దేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు బీసీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్. ఈ కార్యక్రమంలో బిజేఆర్ యువసేన సభ్యులు పిలుట్ల గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# పలు వివాహ వేడుకలకు హాజరైన గద్వాల ఎమ్మెల్యే...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 5 (ప్రజా గొంతుక ):



గద్వాల నియోజకవర్గంలోని గట్టు కె.టి దొడ్డి మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డిహాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు,నాయకులు రామకృష్ణ రెడ్డి, ఉరుకుందు, చంద్రశేఖర్, గోపాల్ రెడ్డి, హరి ప్రసాద్ గౌడ్, వెంకటేష్ గౌడ్, గోపాల్ రెడ్డి తిమ్మప్ప , ఆంజనేయులు, రాజప్ప గౌడ్, సంతోష్, హనుమంత్ రెడ్డి, కృష్ణ , కాసీం, సిద్ధు, వీరేష్ , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 5 (ప్రజా గొంతుక ):

గద్వాల నియోజకవర్గం లోని గట్టు మండల పరిధిలోని ఆరగిద్ద గ్రామం నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మొక్కలు నాటడం జరిగింది.మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు రామకృష్ణ రెడ్డి, చంద్రశేఖర్ రాజప్ప గౌడ్ హనుమంత్ రెడ్డి, సంతోష్, కృష్ణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# గోవుల అక్రమ రవాణా నియంత్రణకు వినతి

అమరేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు గంగిశెట్టి నాగరాజు
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అమ్రాబాద్ పోలీస్ స్టేషన్లో హిందూ వాహిని అమరేశ్వర దేవాలయ కమిటీ,వివేకానంద యూత్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణకి వినతి పత్రం అందజేశారు.అమరేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఆరోగ్యంగా ఉన్న ఆవులు, ఎద్దులు, దున్నలు, గేదెలు, దూడలను అక్రమంగా రవాణా చేసి, వధించే కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వారు పోలీస్ శాఖను అప్రమత్తం చేసి, ఈ ప్రాంతంలోని అరుదైన తూర్పు పోడ జాతి ఆవులను రక్షించాలంటూ విజ్ఞప్తి చేశారు. హిందువుల ఆరాధ్య దైవమైన ఆవులను కాపాడి, హిందూ మనోభావాలకు ఇబ్బంది కలగకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అధ్యక్షులు నోముల పరమేష్ గౌడ్, హిందూ వాహిని అధ్యక్షులు నోముల శంకర్ గౌడ్, మొగిలి గణేష్, నోముల అక్షిత్ గౌడ్, ఏలిజాల రాఖి, ఎలిజాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు పై రాజకీయ కక్షసాధింపు విచారణను తీవ్రంగా ఖండిస్తున్నాం !

– మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



కేటీఆర్ సేన పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ గురువారం మీడియాతో మాట్లాడుతూ,, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై కాంగ్రెస్ ప్రభుత్వం వేస్తున్న నోటీసులు పూర్తిగా రాజకీయ కక్షతో నిండినవని మండిపడ్డారు, కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడు బ్యారేజీలే కాదు,ఇందులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల టన్నెల్లు, 1500 కిలోమీటర్ల కాలువలు ఉన్నాయి అని వివరించారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 35% తెలంగాణ భూమికి సాగునీరు అందుతుంది. హైదరాబాద్‌కు శాశ్వతంగా 40 టీఎంసీలు, పరిశ్రమలకు 16 టీఎంసీలు నీరు అందించే సామర్థ్యం ఉన్న ప్రాజెక్టు ఇదే అన్నారు. 90 మీటర్ల లోతునుంచి నీటిని 600 మీటర్ల ఎత్తుకు పైకి లేపే అత్యాధునిక ప్రాజెక్టును నిర్మించిన ఘనత కేసీఆర్ గారిదేనని స్పష్టం చేశారు. ఇలాంటి మహత్తర ప్రాజెక్టుపై కుట్ర చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్‌లు వేసి కేసీఆర్ ని బద్నాం చేయాలని చూస్తుందనేది ప్రజాస్వామ్యానికి మచ్చ అని పేర్కొన్నారు. ప్రజల మనసుల్లో ఉన్న కేసీఆర్ గొప్పతనాన్ని ఏ రాజకీయ కుట్రలు తగ్గించలేవని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ పాలనే శ్రీరామరక్ష అని ప్రజలందరూ అంటున్నారన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది...

జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 5 (ప్రజా గొంతుక):





పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని అందుకే విరివిగా మొక్కలు నాటి సంరక్షిస్తూ, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలిం చాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కృష్ణవేణి చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవంగాజరుపుకుంటున్నామన్నారు.ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దామనే నినాదంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం %-% 2025ను నిర్వహించడం జరుగుతోందన్నారు. భూమి, నీరు, వాయువుల సంరక్షణతోపాటు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు. ఒకేసారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగానిర్మూలించడంఅత్యవసరమని,ప్రజలు దీనిపై అవగాహన కలిగి చర్యలుతీసుకోవాలన్నారు.పాలిథిన్ వ్యర్థాలు భూమిలో కలవకుండా జాగ్రత్త పడితే భావి తరాలకు మేలు చేసినట్లు అవుతుందన్నారు. ఎక్కువ మొక్కలను నాటి, సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రకృతిని ప్రేమిస్తూ పర్యావరణాన్ని రక్షించడం వలన ప్రకృతి మనభవిష్యత్తరాలకు మేలు చేస్తుం దన్నారు.ప్రతి ఇంటి ముందు మొక్కలను నాటడంతో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని,చెట్లను కాపాడుకు నేందుకు ప్రజలందరూ సహక రించాలని పిలుపునిచ్చారు.అనంతరం పర్యావరణ పరిరక్షణకు అందరూ కంకణబద్ధులై ఉంటామని, ప్లాస్టిక్ నిర్మూలన, మొక్కలను నాటి సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, సహాయక పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ విద్యులత ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు, ఎఫ్.ఆర్.ఓ పర్వేజ్ అహ్మద్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్లల వివాహాలకు పుస్తే,మట్టెలు అందజేత..

వధువుల కు చీరలను అందజేసిన శ్రీ కల్కి భగవాన్ ఆలయం..
కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన అయిత బాలచంద్రం లలిత దంపతులు కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మ్యాదరి స్వప్న నాగరాజుల కుమార్తె మ్యాదరి సదా,మద్నూర్ మండలం సుల్తాన్ పేట్ గ్రామానికి చెందిన అమృత వార్ పోషవ్వ అనుమబోయి ల కుమార్తె అమృతవార్ మహిత ల వివాహాలకు పుస్తె మట్టే లను, వధువులకు చీరలను శ్రీ కల్కి భగవాన్ ఆలయం ద్వారా అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నేటి సమాజంలో కోట్ల రూపాయల డబ్బు ఉన్న పేదవారికి సహాయం చేయాలనే ఆలోచన కొద్దిమందిలో మాత్రమే ఉంటుందని అలాంటి వారిలో అయిత బాలచంద్రం లలిత దంపతులు ఇప్పటివరకు 33 మంది ఆడపిల్లల వివాహాలకు అందజేయడం జరిగిందని,108 మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తే,మట్టలు ఇవ్వడానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. సామాజిక సేవ కునిదర్శనమని వారికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎర్రం చంద్రశేఖర్, గోవింద్ భాస్కర్,పార్శి కామ్ శెట్టి,ఎర్రం విజయ్ కుమార్,పప్పుల శ్రావణి,పబ్బ జ్యోతి,పాత స్వరూప,పబ్బు స్వప్న లు పాల్గొనడం జరిగింది.



# పల్లవి రాము వివాహ వేడుకల్లో పాల్గొన్న...

భాస్కర్ జర్నలిస్టుల బృందం,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 5 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా గోనుపాడు గ్రామంలో పల్లవి రాము వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు సాయికేత్ రెడ్డి నూతన వివాహ జంటకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు .అలాగే. ఈ కార్యక్రమంలో బాగుంట గ్రామం మాది సర్పంచ్ నవీన్ కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మహేశ్వరమ్మ భర్త కురుమన్న,ఎమ్మార్పీఎస్ నాయకులు, జర్నలిస్టు భాస్కర్ బృందం, గోనుపాడు గ్రామ మాజీ సర్పంచ్ మసీద్ లు పాల్గొన్నారు.



# సువర్ణ మహేష్ వివాహ వేడుకల్లో పాల్గొన్న...

ఎమ్మెల్యే తనయుడు సాయికేత్ రెడ్డి,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 5 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా గోనుపాడు గ్రామంలో సువర్ణ మహేష్ వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు సాయికేత్ రెడ్డి నూతన వివాహ జంటకు అక్షింతలు వేశారు.అలాగే. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, పోలీస్ వారి బృందం, పాస్టర్లు, గ్రామ మాజీ సర్పంచ్ మజీద్, గద్వాల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మహేశ్వరమ్మ భర్త కురుమన్న లు పాల్గొన్నారు.



# పుస్తె మెట్టెలు అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 5:

మెదక్ జిల్లా.శివంపేట మండలం,శబాష్ పల్లి గ్రామానికి చెందిన సోమగారి ఆగమయ్య చిన్న కూతురు శిల్ప వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త సొంత నిధుల నుండి ఆ కుటుంబానికి పుస్తె మెట్టెలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పార్వతి సత్యం,బిఆర్ఎస్ గ్రామం కమిటీ అధ్యక్షులు భిక్షపతి,మొహమ్మద్ ఇస్మైల్, గుడికందుల నర్సిములు,మార్థమన్ వెంకటేష్,మహేష్, సురేష్,కుమార్, ఉస్మాన్,భిక్షపతి,నరేష్ భాస్కర్,శేఖర్ నాగరాజ్,విజయ్ మధు, మధు ప్రశాంత్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం

మహాదేవపూర్ గ్రామంలో రెవిన్యూ సదస్సు కార్యక్రమం తాజా మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారమవుతుందని తాజా మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం బల్మూర్ మండలంలోని మహాదేవపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ సదస్సును ఉప తహసీల్దార్ కొర్ర కేశవ్ తో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూభారతి నూతన చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో షెడ్యూల్ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఎక్కువగా ప్రజలు తప్పుల సవరణలు, విరాసత్, ఇతర అంశాల విషయంలో రెవెన్యూ సదస్సులను సంప్రదిస్తున్నారని ఆర్డీవో మాధవి పేర్కొన్నారు. సదస్సులను పరిష్కారం అయ్యే అంశాలను ఇక్కడే పరిష్కరించి ప్రొసీడింగ్ ఇవ్వడం జరుగుతుందని, ఆ తర్వాత ఇతర ప్రక్రియలలో భాగంగా సమస్యను సానుకూలంగా పరిష్కరిస్తామని ఆర్డీవో మాధవి తెలిపారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా ప్రజల స్పందన బాగుందని ఉప తహసీల్దార్ కొర్ర కేశవ్ తెలిపారు. మహాదేవపూర్ గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు పొజిటింగ్ లు అందించారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఆర్డీవో మాధవి కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండలం ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మడి సైదులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి,నరసింహ, కుర్మయ్య, రెనారెడ్డి,సుదర్శన్,స్వామి, కుర్మయ్య,తహసీల్దార్ సిబ్బంది ఎండి జాంగిర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలకు శాశ్వత పరిష్కారం భూభారతి

అమ్రాబాద్ ఎమ్మార్వో శైలేంద్ర కుమార్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి పథకం ద్వారా రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అమ్రాబాద్ ఎమ్మార్వో శైలేంద్ర కుమార్ అన్నారు. గురువారం, ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టాన్ని రైతులు సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. సదస్సులో, ప్రింట్ చేసిన ప్రొఫార్మా దరఖాస్తులను పంపిణీ చేసి, ఆ దరఖాస్తులను పూర్తి చేసిన తరువాత క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చే రెవెన్యూ బృందాలకు రైతులు సహకరించాలని ఎమ్మార్వో కోరారు. రిజిస్ట్రేషన్, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ వద్ద ఉన్న సదుపాయాలను పరిశీలించి, సిబ్బంది పనితీరుపై పలు సూచనలు చేశారు.భూ సమస్యలు ఉన్న రైతులు ప్రొఫార్మా లో సరిగా దరఖాస్తు చేసుకోవాలని, హెల్ప్ డెస్క్ సిబ్బంది అందుకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి కోరే రేణయ్య, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్ బొంత జగన్, రికార్డ్ అసిస్టెంట్ పరమేష్, జూనియర్ అసిస్టెంట్లు బాలస్వామి, రామాంజనేయులు,అశోక్,మారుతి, బాలకృష్ణయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జర్నలిస్టులు

జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి జూన్ 5( ప్రజా గొంతుక ):


జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గ%శీ% మనోపాడు మండల కేంద్రంలో ఓల్డ్ ఎస్సి కాలనీ మేరమ్మ ఆంజనేయులు ల కుమారుడు మహేష్ వెడ్స్ స్వప్న మరియు న్యూ ఎస్సి కాలనీ లో ఉసెనమ్మ నాగరాజు ల కుమారుడు నవీన్ వెడ్స్ మాణికుమారి ల వివాహాలకు హాజరై మీరు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో హ్యాపీగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించరూ.జర్నలిస్టుల బృందం కాశాపోగు జాన్, హెచ్ భాస్కర్, యూత్ యూవనాయకు జగ్గల శివరాముడు మరియు కాలనీ వాసులు రాజు, సుధాకర్లు హాజరయ్యారు.



# శ్రీ గురు పీఠంలో ముగిసిన పూజా కార్యక్రమాలు.

శ్రీ శ్రీ శ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ ఆధ్వర్యంలో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 05:





మెదక్ జిల్లా. శివంపేట మండలం గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురు పీఠం ప్రారంభోత్సవాలు మూడు రోజులపాటు వేద పండితులు పుల్లేటి కుర్తి గణపతి శర్మ, శ్రీ శాస్త్రుల వామన్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో శ్రీ దత్తాత్రేయ, షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం గురువారం రోజున గుంటూరు శ్రీశ్రీశ్రీ విశ్వ యోగి విశ్వంజి మహారాజ్ విశ్వ గురు పీఠాధిపతులు విశ్వనగర్ కరములచే రే దివ్యమూర్తుల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. శ్రీ గురు పీఠం ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు ఆధ్వర్యంలో, ట్రస్ట్ సభ్యుల పర్యవేక్షణలో కన్నుల పండుగగా, భాజా భజన్త్రీలతో, భక్తి గీతాలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు నాయకులకు, ప్రముఖులకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. అలాగే అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఎంఎస్ఎఫ్ మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి గా బుక్కపురం మహేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ఎమ్మార్పీఎస్ ఉద్యమ నిర్మాణం 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. బుధవారం తెలంగాణ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు మంద కృష్ణ మాదిగ ఇంచార్జిలను నియమించారు. అమ్రాబాద్ మండలానికి చెందిన విద్యార్థి నాయకుడు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ గత దశాబ్దకాలంగా పనిచేస్తున్న బుక్కపురం మహేష్ ని మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇట్టి బాధ్యతలు అప్పగించిన జాతీయ రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. జాతి ఉద్యమాన్ని నిర్మాణాత్మకంగా బలోపేతం కోసం ఇచ్చిన కార్యాచరణను విజయవంతం చేస్తూ నా వంతు కృషి చేస్తానని బుక్కపురం మహేష్ తెలిపారు.

# ప్లాస్టిక్ రహిత ప్రపంచంకోసం పిలుపు

**ప్రజా గొంతుక న్యూస్ జూన్ 5/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

సింగరేణి కాలరీస్ కొత్తగూడెం, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని కొత్తగూడెం ఏరియాలో , జిఎం.. కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జి.ఎం. షాలేం రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జి.ఎం. మాట్లాడుతూ, "ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని ముగింపు పలుకుదాం" అనే నినాదంతో ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. సింగరేణి సంస్థ వనమహోత్సవం కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి, వాతావరణ సమతుల్యతకు తోడ్పడుతుందని ఆయన వివరించారు. ప్రతి ఉద్యోగి తమ వ్యక్తిగత బాధ్యతగా మొక్కలు నాటాలని, వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్ తరాలు కాలుష్యం మరియు భూతాపం నుండి ఉపశమనం పొందాలంటే పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన అవశ్యకతను తెలియజేశారు. "చుక్క - చుక్క కలిస్తేనే సముద్రం అవుతుంది" అన్నట్లుగా, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పర్యావరణాన్ని పరిరక్షించినప్పుడే మన భావి తరాలు క్షేమంగా ఉంటారని, దీనికి అందరూ సహకరించాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు.ఈ సంవత్సరంలో వన మహోత్సవంలో భాగంగా 85 హెక్టార్లలో మూడున్నర లక్షలకు పైగా మొక్కలను నాటుతున్నామని, తద్వారా వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్‌ను తగ్గించి ఆక్సిజన్ శాతాన్ని పెంచడంలో ఇది సహాయపడుతుందని జి.ఎం. పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఏరియాలలో భూగర్భ జలాలను పెంచడంలో భాగంగా "నీటి బిందువు జలసింధు" అనే బృహత్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా దాదాపు 60కి పైగా చెరువుల నిర్మాణం చేయాలని నిర్దేశించగా, కొత్తగూడెం ఏరియాకు 8 చెరువులను నిర్మించాలని ఆదేశించారని వివరించారు. సత్తుపల్లిలో నాలుగు, కొత్తగూడెం పరిసర ప్రాంతాలలో నాలుగు చెరువుల నిర్మాణానికి స్థలాలను పరిశీలించి, పనులు చేపట్టామని తెలియజేశారు.సంస్థ ఛైర్మన్ గారి ఆదేశాల మేరకు ఉద్యోగులందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని, ముఖ్యంగా ఒక్కసారి వాడి పారేసే వస్తువులు మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా తగ్గించాలని జి.ఎం. కోరారు. బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వస్తువులు మరియు ప్రత్యామ్నాయ పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ప్లాస్టిక్ సంచులకు బదులుగా కాటన్ లేదా జనపనార సంచులను, ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులకు బదులుగా కాగితపు వస్తువులను వాడాలని, ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగాన్ని తగ్గించి స్టీల్ బాటిళ్లను ఉపయోగించాలని, పదార్థాలను నిల్వ ఉంచడానికి ప్లాస్టిక్ డబ్బాలకు బదులుగా గాజు లేదా స్టీల్ డబ్బాలను వాడాలని ఆయన ఉద్యోగులకు సూచించారు. అలాగే పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.వక్తలు మాట్లాడిన అనంతరం, ఏరియా ఎన్విరాన్మెంట్ ఇంచార్జ్ శ్రీ టి. సత్యనారాయణ జి.ఎం. కార్యాలయ ఉద్యోగులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం, పర్యావరణ పరిరక్షణపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుటలో భాగంగా ఉద్యోగులకు, అధికారులకు, యూనియన్ ప్రతినిధులకు జి.ఎం. గారు జ్యూట్ బ్యాగులను అందజేశారు.అదేవిధంగా, కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్లలో సంబంధిత అధికారులు ఆయా గనుల ఉద్యోగులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జి.ఎం. తో పాటు కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఏ.ఐ.టి.యు.సి. బ్రాంచ్ సెక్రెటరీ శ్రీ వి. మల్లికార్జున్ రావు, ప్రాతినిధ్య సంఘం ఐ.ఎన్.టి.యు.సి. వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎండి. రజాక్, అధికారుల సంఘం ట్రెజరర్ శ్రీ వై.వి. రావు, ఎస్.ఓ.టు జి.ఎం. శ్రీ జి.వి. కోటిరెడ్డి, ఏ.జి.ఎం. (ఫైనాన్స్) శ్రీమతి కె. హన సుమలత, ఏరియా ఎన్విరాన్మెంట్ ఇంచార్జ్ శ్రీ టి. సత్యనారాయణ, డి.జి.ఎం. (ఐ.ఈ.డి.) శ్రీ ఎన్. యోహాన్, మేనేజర్ క్వాలిటీ శ్రీ మదన్ మోహన్, పర్చేస్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ శ్రీ బి. మాధవ్, సీనియర్ పి.ఓ.లు శ్రీ మజ్జి మురళి, శ్రీమతి జి. సంఘమిత్ర, ఏరియా ఎస్టేట్ ఆఫీసర్ శ్రీ బి. తౌర్యా, జి.ఎం. ఆఫీస్ ఫిట్ సెక్రటరీలు శ్రీమతి కె. సౌజన్య, సి.హెచ్. సాగర్, ఇతర శాఖాధిపతులు, అధికారులు, జి.ఎం. కార్యాలయ సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు, కాంట్రాక్ట్ వర్కర్లు పాల్గొన్నారు.




## ఈనెల 27న రెడ్ క్రాస్ సర్వసభ్య సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో :



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నాగర్ కర్నూల్ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం ఈనెల 27వ తేదీన జరగనుంది. ఈ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ (జిల్లా అధ్యక్షుడు) ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశం ద్వారా జిల్లా రెడ్ క్రాస్ కార్యకలాపాల సమీక్ష, కొత్త ప్రణాళికలు, అలాగే సభ్యుల సూచనల ఆధారంగా మరింత అభివృద్ధికి మార్గదర్శకాలు రూపొందించనున్నాయి. సమావేశంలో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాల ప్రాధాన్యత, విస్తరణ, భవిష్యత్తు ప్రణాళికలు, నిధుల వినియోగం వంటి అంశాలపై చర్చ జరుగనుంది. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి శాశ్వత సభ్యులు, ప్యాట్రన్, లైఫ్ అసోసియేట్ సభ్యులు అందరూ ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాల్సిందిగా కార్యదర్శి కోరారు. ప్రతి ఒక్కరు తమ విలువైన సూచనలు, సలహాలు అందించడం ద్వారా జిల్లా రెడ్ క్రాస్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా ఛైర్మన్ సూచనలతో, కార్యదర్శి రమేష్ రెడ్డి జిల్లా స్థాయిలో కొనసాగుతున్న రెడ్ క్రాస్ కార్యక్రమాల వివరాలను సమగ్రంగా అందిస్తారు. ఇందులో అత్యవసర సేవలు, రక్తదాన శిబిరాలు, విపత్తు నిర్వహణ సహకారం, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు వంటి వాటి వివరాలు ఉంటాయి. "రెడ్ క్రాస్ కార్యకలాపాల విజయవంతతలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం. సభ్యులందరూ ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరై, తమ సూచనలు, సలహాలతో సహకరించాలి. ప్రతి ఒక్కరి చురుకైన భాగస్వామ్యం ద్వారా జిల్లాలోని రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను మరింత ప్రభావవంతంగా తీసుకెళ్లగలము," అని రమేష్ రెడ్డి తెలిపారు.

## గణేష్ లావణ్య వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి విజయ్ కుమార్



పరిగి నియోజకవర్గ, కుల్కచర్ల మండల పరిధిలోని, ముజహిద్ పూర్ గ్రామనికి చెందిన, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త, కిన్నెరి గణేష్ లావణ్య వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వదువరులను, ఆశీర్వదించిన పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి వారితో పాటు ఈ కార్యక్రమంలో, పరిగి మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బృంగి హరికృష్ణ,కుల్కచర్ల మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సారా శ్రీనివాస్, ముజహిద్ పూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాసాని పెంటయ్య, మాజీ వార్డ్ మెంబెర్ చిట్టెల వెంకటయ్య, అరవింద్, శేఖర్, యాదయ్య, రాజు, గుండా రాజు, రాములు,చిట్టెల అంజిలయ్య,సుమన్ కృష్ణ గోపాల్,కృష్ణ, స్థానిక నాయకులు గ్రామస్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## కేబినెట్ సబ్‌కమిటీసమావేశం ఉద్యోగుల సమస్యలు సానుకూలంగా పరిశీలన

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కమిటీ సమావేశం

ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-



తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన బుధవారం సచివాలయంలో కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి త్రీమెన్ కమిటీ ఆఫీసర్లు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జే.ప్రేమ్, ట్రెజరర్ కైలాష్, అలాగే రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో జేఏసీ ప్రతినిధులు 57 అంశాలతో కూడిన ఉద్యోగుల వివిధ డిమాండ్ లను సబ్ కమిటీకి వివరించారు. ముఖ్యంగా, సచివాలయం ఉద్యోగుల సమస్యలను ప్రస్తావిస్తూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జే.ప్రేమ్ ప్రత్యేకంగా మాట్లాడారు. "ప్రస్తుతం సచివాలయంలో పని భారం చాలా అధికంగా ఉంది. సచివాలయం ప్రభుత్వ పరిపాలనకు వెన్నుముకగా నిలుస్తోంది. అయినప్పటికీ, సచివాలయ ఉద్యోగుల బిల్లులు పెండింగ్‌లో ఉంచడం సరికాదు. వెంటనే అన్ని రకాల బిల్లులను విడుదల చేయాలి. అలాగే, పెరిగిన ధరలకు అనుగుణంగా పెండింగ్‌లో ఉన్న డి.ఎలను మంజూరు చేయాలి. సచివాలయంలో పైలట్ ప్రాజెక్టుగా ఐదు రోజుల పని దినాల విధానాన్ని అమలు చేయాలి" అని ఆయన పేర్కొన్నారు. మిగతా అంశాలకు సంబంధించిన రిప్రెజెంటేషన్ కూడా సమర్పించబడింది. ప్రతినిధులు చేసిన అభ్యర్థనలు, విన్నపాలను సానుకూలంగా విన్న సబ్ కమిటీ మంత్రులు, ఇవి గురువారం జరగబోయే క్యాబినెట్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మిగతా మంత్రి వర్గ సహచరులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఈ సమావేశం సానుకూల వాతావరణంలో జరిగిందని, తమ సమస్యలకు పరిష్కారం వచ్చే విధంగా నిర్ణయాలు వెలువడతాయని ఆశ వ్యక్తం చేశారు. సచివాలయ ఉద్యోగుల సమస్యలను సబ్ కమిటీ సీరియస్‌గా పరిశీలిస్తుండటంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## బక్రీద్ పండుగ ముస్తాబైన ఈద్గా.

మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు లాయక్ ఆధ్వర్యంలో,

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 5:






(ఈద్-ఉల్-అజా) బకరా ఈద్ పండుగను పురస్కరించుకొని మెదక్ జిల్లా శివంపేట మండలం,దొంతి గ్రామంలోని గల ఈద్గా వద్ద ముమ్మర ఏర్పాట్లు శివంపేట మండలం దొంతి గ్రామంలో బండమీద గల ప్రార్థనలకు ఇదిగా కమిటీ వారు ఏర్పాట్లు చేయడం జరుగుతోంది ఏడో తారీఖు శనివారము ఉదయం 9 గంటలకు జరగబోయే సామూహిక ప్రార్థనలకు ఏర్పాటు చేస్తున్నట్లు ఈద్గా కమిటీ ఛైర్మన్ ఎండి లాయక్ పాత్రికేయులతో తెలపడం జరిగినది ఏడో తారీఖు బక్రీద్ పర్వదినం సందర్భంగా ఉదయం జరగబోయే ప్రార్థనలకు పరిశుభ్రత తో పాటు భక్తులకు మంచినీళ్లు,నీళ్ల సౌకర్యం,టెంట్, షామియాలు మైక్ సౌండ్,సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఐదు గ్రామాల ముస్లిం సోదరులు పాల్గొంటారని తెలపడం జరిగింది. ఆయా గ్రామాలు పాంబండ,గుండ్లపల్లి,శభాష్ పల్లి,మక్దంపూర్,దొంతి గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు ప్రతి ఏటా పాల్గొని ప్రార్థనలు చేయడం జరుగుతుంది.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం.

అందజేసిన తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 5:


మెదక్ జిల్లా.శివంపేట మండలం, రత్నాపూర్ గ్రామంలో బొల్లు మానెమ్మ మృతి చెందిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న శివంపేట మండల ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త అలాగే వారి సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల యాదగిరి,నాయిని వేమారెడ్డి,చిక్కుడు బాలేష్,బొగ్గుల శ్రీనివాస్,కుమ్మరి శంకర్,చెరివిరాల అశోక్ గుప్తా, కండగారి కృష్ణ,మంగళ్ దుర్గయ్య,బొల్లు నరసయ్య, ఉట్ల శ్రీనివాస్,బొగ్గుల కుమార్,శ్రీనివాస్, బెస్త మల్లేశా తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎంపీ వద్దిరాజు తన పెద్దన్న కిషన్, తమ్ముడు వెంకటేశ్వర్లుతో కలిసి నూతన వధూవరులకు ఆశీస్సులు

ప్రజా గొంతుక /ఇనుగుర్తి /జూన్ /5

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన పెద్దన్న కిషన్, తమ్ముడు వెంకటేశ్వర్లు, సన్నిహితులు వేం రాంచంద్రారెడ్డిలతో కలిసి నూతన వధూవరులు అక్షయ-ఉపేందర్ లకు ఆశీస్సులు అందజేశారు.ఎంపీ రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో గురువారం తన వద్ద పనిచేసే సాత్విక్ చెల్లె అక్షయ పెళ్లికి పెద్దన్న కిషన్, తమ్ముడు వెంకటేశ్వర్లు, సన్నిహితులు రాంచంద్రారెడ్డిలతో కలిసి హాజరయ్యారు.దూదిగామ కవిత-రాజు దంపతుల ఏకైక కూతురు అక్షయ (సాత్విక్ చెల్లె)పెళ్లి కోమట్లగూడెం పైండ్ల స్వరూప-యాకయ్య ఏకైక కుమారుడు ఉపేందర్ తో ఇనుగుర్తిలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్ర,వద్దిరాజు కిషన్,వద్దిరాజు వెంకటేశ్వర్లు, వేం రాంచంద్రారెడ్డిలు పుష్పగుచ్ఛమిచ్చి, అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా వివాహ వేడుక

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్

బోనకల్లు మండలం మోటమర్రి గ్రామ ఎస్సీ కాలనీవాసులు బలవంతపు జ్ఞానయ్య రాహేలు దంపతుల కుమారుడు బలవంతపు నరసింహారావు సీత ల వివాహ కార్యక్రమానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మార్పీఎస్ నాయకులు. ఈ వివాహ వేడుకకు ముఖ్య అతిథి గా విచ్చేసిన ఎన్ టీ ఆర్ జిల్లా యం ఎస్ పి అధ్యక్షులు మంద పిచ్చయ్య మాదిగ మరియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ఈ కార్యక్రమంలో బోనకల్ మండల మాజీ అధ్యక్షులు మంద అశోక్ తాటికొండ వెంకటరత్నం తోటపల్లి చిన్న సైదులు మాదిగ సీనియర్ ఎంఎస్పి నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ మాజీ మధిర మండల అధ్యక్షులు కొండూరి రాజేష్ మాదిగ వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ గట్టిగుండ కిషోర్ మాదిగ కన్నెపోగు ప్రభాకర్ నంద్రు మనోహర్ మాదిగ కన్నె పోగు నాగరాజు మాదిగ యంగల ప్రసాద్ మాదిగ స్థానిక ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మణికంఠ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ షాప్ ను ప్రారంభించిన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

ప్రజా గొంటుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో రైతులకు సేవ చేయాలన్న ముఖ్య ఉద్దేశంతో శ్రీ మణికంఠ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ షాప్ బుధవారం రోజున వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ల చేతుల మీదుగా ప్రారంభోత్సవం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది చౌటుప్పల మరియు చుట్టుపక్కల మండలాల రైతులకు నాణ్యమైన విత్తనాలు మరియు పురుగుల మందులు అందజేయాలని లాభాపెక్షా లేకుండా రైతులకు సేవ చేయాలని దృక్పథంతో ఈ యొక్క షాప్ ని ఏర్పాటు చేయడం జరిగింది రైతులు ఈ యొక్క షాప్ కు విచ్చేసి మావద్ద లభ్యమైన విత్తనాలు ,పురుగుల మందు లు ఖరీదు చేసుకొని మంచి పంట రాబడి సాధించాలని శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయ ఛైర్మన్ బొబ్బిల్ల మురళి కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ ఛైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్,వెల్ల రాజశేఖర్ రెడ్డి, ఉప్పు భద్రయ్య, బాబాషరీఫ్,కామిశెట్టి భాస్కర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ మండలం లంకలపల్లి గ్రామంలో రోడ్డు వెడల్పుకు మార్కింగ్ చేసిన అధికారులు.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ).



నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామానికికోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనల మేరకు మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో ప్రధాన రహదారి వెడల్పు పనులను ప్రారంభించడానికి ఆర్ అండ్ బి అధికారులు కొలతలు మార్కింగ్ చేయడం జరిగింది. మర్రిగూడ మండల లెంకలపల్లి గ్రామ శివారు వరకు నాలుగు కిలోమీటర్ల వరకురోడ్డు పనులకు రూ.లు 10 కోట్లు మంజూరైనట్లు ఆర్ అండ్ బి అధికారిఇంజనీరింగ్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# పెళ్లిరోజు సందర్భంగా అనాధ ఆశ్రమానికి నిత్యవసర వస్తువులు అందజేసిన దంపతులు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన మహమ్మద్ అజారుద్దీన్ ఆసియా వివాహ మహోత్సవ సందర్భంగా వరంగల్ శివనగర్ లో ఉన్న అనాధ ఆశ్రమం లో పెళ్లిరోజు వేడుకలు నిర్వహించారు అనాధ పిల్లల సమక్షంలో వివాహ మహోత్సవ వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు పిల్లలకి కేకు చాక్లెట్ బిస్కెట్లు పంపిణీ చేశారు అనంతరం నిత్యవసర వస్తువులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా వివాహ మహోత్సవం సందర్భంగా పిల్లలకి సహాయంగా ఉంటుందని నిత్యవసర వస్తువులు అందజేశాము అని తెలిపారు ఈ పిల్లల మధ్యన వివాహ మహోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు రాబోయే రోజుల్లో ఆశ్రమానికి తోడుగా ఉంటామని అన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోల మల్లయ్య మర్రిగూడ).
నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గురువారం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ,చండూరు, మర్రిగూడ ,నాంపల్లి, గట్టుప్పల్ మునుగోడు నియోజకవర్గం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలెక్టర్ , ఎమ్మెల్సీ నెలి కంటి సత్యంపాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇండ్లు మంజూరువాళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. రాని వాళ్ళు అధైర్య పడొద్దు పేద వాళ్ళందరికీ ఇండ్లు ఇప్పించే బాధ్యత నాది అని చెప్పడం జరిగింది.



# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం.

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిమునుగోడు నియోజకవర్గఎమ్మెల్యేగారి చేత .
(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ).

మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలం లంకలపల్లి గ్రామంలోమధ్యాహ్నం 1:00 గంటలకు మునుగోడు లోని క్యాంపు కార్యాలయం వద్ద ఇందిరమ్మ ఇండ్లుమంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లమంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా లెంకలపల్లి గ్రామంలోని 26 మంది లబ్ధిదారులకు ఇండ్లమంజూరి పత్రాలను గ్రామ సెక్రటరీ ఉమాదేవి , మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీ రామదాసు శ్రీనివాస్,మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బనబోయిన రామకృష్ణ,మర్రిగూడ మండల జడ్పీటీసీ మేతరి యాదయ్య మాజీ లెంకలపల్లి గ్రామ మాజీ గ్రామ సర్పంచ్ పాక నగేష్,మాజీ ఎంపీటీసీ ఏర్పుల శ్రీశైలం, మాజీ వార్డు నంబర్స్ చాపల రవి,పెంబళ్ళ గిరి,మర్రిగూడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పగిళ్ళ హరీష్ సమక్షంలో లబ్ధిదారులకు పత్రాలను అందజేయడం జరిగింది.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయంఅందించిన బాల్యమిత్రులు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



చిన్ననాటి కాలంలో వారితో పాటు చదువుకున్న మిత్రుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి తోటి విద్యార్థులు గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. ఓదెల మండలం పొత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 సంవత్సరంలో వారితోపాటు విద్యను అభ్యసించిన ఎనగందుల రాజు ఇటీవల మల్లయ్య పల్లె గ్రామంలో గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో అప్పట్లో రాజు తో చదువుకున్న మిత్రులందరూ కలిసి రాజు కుమార్తె పేరు మీద ఉన్నత చదువులు కొరకు రూ. 25000 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడిదుల రవీ గుండ్లపల్లి శ్రీనివాస్ వంగ కుమార్ గడ్డం ఉపేందర్ ఐలయ్య రవి మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన న్యాయ సేవ సంస్థ చైర్మన్,సబ్ జడ్జి వరూధిని

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



పర్యవరణ దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవా సంస్థ నర్సంపేట ఆద్వర్యంలో గౌరవ మండల న్యాయ సేవ సంస్థ చైర్మన్,సబ్ జడ్జి వరూధిని అధ్యక్షతన కోర్ట్ ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింధి.ఈ కార్యక్రమంలో జడ్జి మాట్లాడుతూ అందరు తప్పనిసరిగా మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కే.సంజయ్ కుమార్,కార్యదర్శి మోటురి రవి న్యాయవాదులు దాసి రమేష్ ,పుట్టపాక రవి,టి.సునీత మరియు కోర్ట్ సిబ్బంధీ తదితులున్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు రైతులు లకు మేలు

ప్రజా గొంతుక ఎలిగేడు




ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామంలో గురువారం మండల వ్యవసాయ అధికారి ఉమాపతి రైతుల పంట పొలాల్లో పరిశీలించి.ఉదయ్ కుమార్ రావు పొలంలో ఆయిల్ ఫామ్ పంటను నాటారు. రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగు చేయాలని రైతులను కోరారు. ఆయిల్ ఫామ్ సాగు చేయడం వల్ల రైతులకు అధిక లాభాలు వస్తాయని రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగుపై దుష్టి చాలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఉమాపతి, హార్టికల్చర్ ఆఫీసర్ మహేష్, రాయల్ పంప్ కంపెనీ సీఈవో కళ్యాణ్, ఏ ఈ ఓ గణేష్, ఫీల్డ్ ఆఫీసర్ అభిలాష్, రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఓం సాయిబాబా, గురుదత్త దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న బండారి గంగాధర్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 05:





మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ శ్రీశ్రీ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా, గురుదత్త దత్తాత్రేయ మూడవ రోజు ఉత్సవాలలో భాగంగా విగ్రహ ప్రతిష్టాపన మరియు వేద పండితుల ఆధ్వర్యంలో గావ్యంత పూజలు, శిఖర ధ్వజ సాయిబాబా దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్టాపన పీఠ పూజలు.రత్న న్యాసము, కుంభాభిషేకములు మహా పూర్ణ హారతి కుంభాభిషేకంలో ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా స్వామివారి పూజలు నిర్వహించడం జరిగింది ఇట్టి మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై బీసీ నాయకులు కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ ఆ స్వామి వారి దర్శన భాగ్యం చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ శివకుమార్ గౌడ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,చుక్క శ్రీను, వెంకట్ రెడ్డి,బండారి సాయికిరణ్, బిజిఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు, రాథోడ్ తదితరులు పెద్దలు పాల్గొన్నారు.





# కౌన్సిల్ సమావేశంలో సమస్యలు పై చర్చించిన కార్పొరేటర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జూన్ 5,

ఈరోజు హైదరాబాద్ లో జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన 11వ సర్వసభ్య సమావేశంలో రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ బూరుగడ్డ పుష్పనగేష్ పాల్గొని ముఖ్యంగా రానున్న వర్ష కాలం దృష్టిలోనుంచుకుని ఓల్డ్ రామచంద్రపురం నుంచి మల్లికార్జున నగర్ కాలనీ లో ఉన్న నాలాల గురించి కౌన్సిల్ సమావేశంలో చర్చించి సమస్యను పరిష్కరించి అభివృద్ధి దిశగా అడుగులు ముందుకు వెయ్యాలి అని కోరారు.అలాగే ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్,శానిటేషన్,సిసి రోడ్లు,యూజీడి లైన్స్,యు బి డి వర్క్స్ గురించి చర్చించిన సమావేశంలో మేయర్,డిప్యూటీ మేయర్,కమిషనర్ మరియు అధికారులు,ఎక్స్ అఫీషియో మెంబర్స్ పాల్గొన్నారు.



# ఘనంగా హెచ్.ఎ.డబ్ల్యూ వడ్డే నాగార్జున జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక బాలానగర్

హెచ్.ఏ.ల్ హెచ్.ఏ.డబ్ల్యూ గుర్తింపు యూనియన్ జాయింట్ సెక్రటరీ వడ్డే నాగార్జున జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు సి అధ్యక్షులు, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు యూనియన్ ఆఫీస్ లో ఘనంగా నిర్వహించారు. శాలువాతో సత్కరించి పూల మాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో యూనియన్ హానరబుల్ ప్రెసిడెంట్ విజయ్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు కుతాడి కృష్ణా,శ్రీనివాస్ బాబు,ప్రవీణ్,జాయింట్ సెక్రటరీ వెంకటేష్, నవీన్ అజయ్,సీనియర్ ఆర్గనైసింగ్ సెక్రటరీ డి.కృష్ణా బాబు,అబ్దుస్ షకూర్,రాములు,పరమేష్,భాస్కర్, బిక్షం,తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లు లేక తన్లాడుతున్న జనం

కలెక్రర్ సారు జర పట్టించుకోండి
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో నీళు లేక తన్లాడుతున్న జనం ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోకుండా ప్రజలను గాలికి వదిలేసిన చందనంగా తయారైందని గ్రామ ప్రజలు వాపోతున్నారు.గ్రామానికి సంబంధించిన మౌలిక వసతులు లేక అధికారులు పట్టించుకునే వారు లేక అనేక రకాలుగా గ్రామం వెనుకబడిపోయి ఈరోజు దిక్కులేని ఊరుగా తయారైందని అధికారులు కూడా స్పందించకుండా ముఖము చాటేస్తూ వాళ్ళు ప్రజలకు కనబడకుండా ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని తెలంగాణ ఉద్యమ నాయకులు జనిగల నరసింహ అన్నారు.నరసింహ మాట్లాడుతూ జనాలను పట్టించుకునే నాధుడు లేడా ఎటుపోయారు అధికారులు ఏమి చేస్తున్నారు.ప్రజల కొరకు ప్రజల బాధల తీర్చే అధికారులు ఏమైనటు మరి దేవలమ్మ నాగారం గ్రామంలో గత వారం రోజులు గా నీళ్ల లేక జనాలు అనేక రకాలుగా ఇబ్బంది పడుతుంటే ఒక్క అధికారి కూడా ఇటుపక్క చూడకుండా ప్రజల సమస్యలను గాలికి వదిలేసినటువంటి సందర్భంలో జిల్లా కలెక్టర్ సారు తక్షణమే స్పందించి అధికారుల మీద చర్యలు తీసుకొని దేవలమ్మ నాగారంలో మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించి ప్రజలకు నీరునందించే కార్యక్రమాన్ని చేపట్టి అధికారులను వెంబడే దేవలమ్మ నాగారం గ్రామాన్ని పంపించి గ్రామంలో ప్రజలు పడుతున్న బాధలను చూడాలని కలెక్టర్ ను కోరారు. వారం రోజులుగా నీళ్ల లేక నీళ్లను కొనుక్కొని పూట ఎల్లదీసున్న జనం.పేద వాళ్లు నీళ్లుకొనుకున్నే స్తొమత లేనివాళ్ళు నీళ్ల లేక అలాగే ఉండిపోవాలసిందేనా అని ప్రశించారు. జనిగల నరసింహ



# చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక/మల్యాల

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.మల్యాల అంగడి బజార్ నుంచి, బ్లాక్ చౌరస్తా సోనియ గాంధీ గుడి వరకు , పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీతో డిజె సౌండ్ తో వెళ్లి,కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగనంద రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యము శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్ , దార మాదిరెడ్డి , వెలుమా లక్ష్మారెడ్డి , యువజన కాంగ్రెస్ మ0డల అధ్యక్షులు శనిగారపు తిరుపతి,సింగిల్ విండో చైర్మన్లు ముత్యాల రామలింగ రెడ్డి , తోట్ల చంద్రశేఖర్ , మ్యాక లక్ష్మణ్ ,అగంతపు వంశీ రవళి, కంచర్ల లక్ష్మణ చారి డైరెక్టర్లు, కనకట్ల జలంధర్, ముప్పరపు సాగర్ , కొలకని మారుతి ,స్వామి రెడ్డి, నేరెళ్ళ సతీష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, దిండు ప్రవీణ్, ఎండి ఇమామ్ , మల్లయ్య బుచ్చిరెడ్డి, శంకర్ గౌడ్, నక్కనిల్, కట్కూరి ప్రశాంత్, వీరాబతిని ప్రసాద్ , కొట్టేపల్లి బాబు , జాఫర్ , హరినాథ్ , దూడం రామాంజనేయులు, కొండబత్తిని అనిల్, దూస వెంకన్న, బట్టు విజయ్, బివి రమణ, బండి రవి, సాయి, చైతన్య , వంశీ ,రమేష్, నరసింహ రెడ్డి, కిషన్ రెడ్డి , అలంకర్,హరీష్, ఆదిత్య ,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం శుభాకాంక్షలు.. తుంగతుర్తి రవి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి 5 జూన్ 2025

పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి మాట్లాడుతూ నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగాచేయి చేయి కలుపుదాం...ప్రతి ఒక్కరం ఒక మొక్కను నాటుదాం...పర్యావరణాన్ని ప్రేమిద్దాం, పరిరక్షిద్దాం...మన భూమి మన బాధ్యత, మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది.ప్రతి చిన్న కృషి పెద్ద మార్పుకు నాంది అవుతుంది.నేటి మొక్క రేపటి శ్వాస,నేటి బాధ్యత రేపటి భద్రత.పరిశుభ్ర వాతావరణం ఆరోగ్యమైన జీవితం.. అన్నారు






# రామ సహాయం రఘురాం రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ కోటా రాంబాబు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

గౌరవనీయులు ఖమ్మం పార్లమెంటు సభ్యులు శ్రీ రామ సహాయం రఘురాం రెడ్డి ఎంపీగా ఎన్నికై సంవత్సర కాలం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఖమ్మంలో వారి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు హాజరయ్యారు. ముందుగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ లో పాల్గొని కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో జిల్లా నాయకత్వంతో పాటు పాల్గొని వారు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం మిస్సింగ్ కేసు నమోదు

మేడిపల్లి మండలం ప్రజాగొంతుక ప్రతినిధి 5 జూన్ 2025



మేడిపల్లి మండలం పరిధిలోని శ్రీ దొంత వెంకటేశం అమ్మసాని వెంకటరెడ్డి కాలనీ చెందిన వ్యక్తి తన భార్యతో కలిసి ఇద్దరూ తమ బంధువుల వివాహానికి హాజరు కావడానికి తమ పిల్లలను ఇంట్లో వదిలి స్వగ్రామానికి వెళ్లారు.24.05.2025 రోజున మధ్యాహ్నం 3:30 గంటలకు అతని పెద్ద కుమారుడు దొంత వెంకట రమణ (19) తన తమ్ముడు మణికంఠకు తన మొబైల్ ఫోన్ రిపేర్ చేయడానికి బయటకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి బయలుదేరాడు. కానీ నేటికీ ఇంటికి తిరిగి రాలేదు, అతని మొబైల్ ఫోన్ 6301711415 స్విచ్ ఆఫ్‌లో ఉంది. తరువాత వారు అన్ని చోట్ల వెతికారు కానీ ఫలితం లేకపోయింది.. ఇట్టి విషయం పై మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనధి.

# నకిలీ విత్తనాలను అరికట్టాలి

అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్
ప్రజా గొంతుక జూన్ 5 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి




ములకలపల్లి:అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ ములకలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ గన్య నాయక్ కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు కల్లూరు కిషోర్ మాట్లాడుతూ.విత్తనాలు ఎరువులు పురుగు మందులు రైతులకు అందుబాటులో ఉండేలా అధికారులు చూడాలని.నకిలీ విత్తనాలను అరికట్టాలని,నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేసే కంపెనీలను,నకిలీ విత్తనాలు విక్రయించే వ్యాపారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ సీజన్ మొదలు కాకమునుపే రైతులకు విత్తనాలు ఏరువులు పురుగు మందులు అందుబాటులో ఉండాలని.రైతులకు,కౌలు రైతులకు బ్యాంక్ రుణాలు మంజూరు చేయాలని.వ్యవసాయ పరికరాలు రైతులకు కౌలు రైతులకు సగం సబ్సిడీ తో ప్రభుత్వమే అందించాలని ఎస్సీ ఎస్టీ మైనారిటీ రైతులకు ఉచితంగా వ్యవసాయ పరికరాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ జిల్లా నాయకులు నూపా భాస్కర్ అఖిలభారత ఐక్య రైతు సంఘం పాల్వంచ డివిజన్ కార్యదర్శి నకిరికంటి నాగేశ్వరరావు,మండల కార్యదర్శి ఎర్ర గొర్ల రామారావు మండల నాయకులు మడకం యర్రన్న తదితరులు పాల్గొన్నారు

# నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

## తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య మర్రిగూడ.


(ప్రజా గొంతుక ప్రతినిధి మర్రిగూడ).



మునుగోడు నియోజకవర్గ మర్రిగూడ మండలం అన్ని గ్రామాలలో అర్హత కలిగిన వ్యక్తులకు ఇందిరమ్మ ఇండ్లు రాలేదని తీవ్రమైన అన్యాయం జరుగుతుందని మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పోలేమల్లయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మర్రిగూడ మండలంలోని 18 గ్రామ పంచాయతీలో ఇందిర ఇండ్లు రాకపోవడం అధికారుల నిర్లక్ష్యం మని ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన నిరుపేదల ఇండ్లకు వెళ్లి లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఉదాహరణ నా యొక్క ఇల్లు కూలిపోయింది. 2014లో అప్పటినుండిఅప్లికేషన్ పెట్టిన ఇంతవరకు నాకు ఇల్లు కూడా రాలేదు.

# 6న లాసెట్ ప్రవేశపరీక్ష

, హైదరాబాద్: ప్రజా గొంతుక ప్రతినిధి 5 జూన్ 2025.



న్యాయ విద్య కోర్సుల్లో ప్రవేశానికి ఈ నెల 6వ తేదీన లాసెట్ నిర్వహించనున్నారు. ఆరోజు మూడు విడతలుగా పరీక్షలు జరుపుతారు. మొత్తం 57,715 మంది దరఖాస్తు చేసుకున్నారు. మూడేళ్ల ఎల్ఎల్బీకి 41,210 మంది, అయిదేళ్ల ఎల్ఎల్బీకి(ఇంటర్ విద్యార్హతతో) 11,695 మంది, ఎల్ఎల్ఎంకు 4,810 మంది హాజరుకానున్నారని కన్వీనర్ ఆచార్య బి.విజయలక్ష్మి తెలిపారు. హాల్‌టికెట్లు వెబ్‌సైట్లో ఉన్నాయని, పరీక్ష ప్రారంభం తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతించేది లేదని ఆమె స్పష్టంచేశారు.

# లైట్ మోటర్ వెహికల్ హెల్పర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు పర్కాల రాము గౌడ్

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్



లైట్ మోటార్ వెహికల్ హెల్పర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ చౌటుప్పల్ యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది.ఈ యొక్క ఎన్నికలలో యూనియన్ సభ్యులు అందరూ కలిసి కొత్త అధ్యక్షుని ని ఘనంగా సన్మానించడం జరిగినది.ఇట్టి కార్యక్రమానికి సహకరించిన యూనియన్ సభ్యులందరికీ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు రాము గౌడ్ ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.నా యొక్క బాధ్యతను సక్రమంగా నిర్మిస్తానని నూతన అధ్యక్షుడు హామీ ఇచ్చారు. గౌరవ అధ్యక్షులు పావుసెట్టి నరసింహ అధ్యక్షులు పరకాల రాము గౌడ్ ఉపాధ్యక్షులు పులకరం రాజు ప్రధాన కార్యదర్శి అంతటి నరేష్ సహాయ కార్యదర్శి రేపల్లి లింగస్వామి ముఖ్య సలహాదారులు గంధసిరి సత్యం ప్రస్తుతం మహంకాళి అంజయ్య పాలెం శంకర్ కార్యవర్గ సభ్యులు పబ్బసత్యం పరకాల చంద్రయ్య తూర్పుంటి యాదయ్య పరకాల ప్రసాద్ పెద్దగోని శివకుమార్ స్వామి లను ఎన్నుకోవడం జరిగినది.

# 18 నుంచి టెట్ 9 రోజులు 16 విడతల్లో పరీక్షలు

హైదరాబాద్ ప్రజా గొంతుక ప్రతినిధి




6 జూన్ 2025 తెలంగాణ రాష్ట్రంలో టెట్ పరీక్ష పేపర్, మాధ్యమం, జిల్లాల వారీగా షెడ్యూల్ వెల్లడి ఈనెల 9 నుంచి అందుబాటులో హాల్‌టికెట్లు ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్–2025)లు ఈనెల 18వ తేదీ నుంచి జరగనున్నాయి. నోటిఫికేషన్‌లో 15వ తేదీ నుంచి పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. చివరకు 18–30వ తేదీ వరకు కొనసాగనున్నాయి. మొత్తం తొమ్మిది రోజుల పాటు రోజుకు రెండు విడతల్లో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ పేర్కొంది. ఈ మేరకు పేపర్, మాధ్యమం, జిల్లాల వారీగా పూర్తి షెడ్యూల్‌ను టెట్ ఛైర్మన్, పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి బుధవారం విడుదల చేశారు. టెట్‌కు మొత్తం 1,83,653 దరఖాస్తులు అందాయి. పేపర్–1కు 63,261 మంది, పేపర్–2కు 1,20,392 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈనెల 9వ తేదీ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఉదయం 9గంటల నుంచి 11.30 వరకు, మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఈనెల 18, 19, 20, 23, 24, 27, 28, 29, 30 తేదీల్లో పరీక్షలు నిర్వహిస్తారు. 23న మధ్యాహ్నం విడత, 28న ఉదయం విడతల్లో మాత్రమే పరీక్ష జరపనున్నారు. పూర్తి షెడ్యూల్‌ను వెబ్‌సైట్లో ఉంచినట్లు అధికారులు పేర్కొన్నారు.

# డీఈఈ సెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్ ప్రజా గొంతుక ప్రతినిధి



5 జూన్ 2025 న్యూస్ టుడే: డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రవేశాల కోసం నిర్వహించిన డీఈఈసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ప్రవేశ పరీక్షకు 33,321 మంది హాజరయ్యారు. తాజాగా విడుదలైన ఫలితాల ప్రకారం, 28,448 మంది క్వాలిఫై అయ్యారు. ఈ నేపథ్యంలో ఈ నెల(జూన్) 9 నుంచి 13 వరకు రాష్ట్రంలోని 10 డైట్ కాలేజీల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు. జూన్ 14 నుంచి 17 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకువచ్చు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 50కి పైగా డైట్ కాలేజీల్లో 4000 వరకు సీట్లు అందుబాటులో ఉన్నట్లు సమాచారం.

# మొక్కలు ప్రగతికి మెట్లు

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్



బోనకల్ మండలం మోటమర్రి గ్రామంలో అత్యవసర వైద్యశాల విభాగము నందు(108) పనిచేయుచున్న నంద్రు మనోహర్ ఇంటి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వారి ఇంటి వద్ద మొక్కని నారడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బోనకల్ మండల మాజీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద అశోక్ ( ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్) మాట్లాడుతూ పెరుగుతున్న పకృతి వైపరీత్యాలు ఉష్ణోగ్రతలు ముదురుతున్న వాయు కాలుష్యం వలన అది మన భవిష్యత్తుపై పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని అని అన్నారు. వీటన్నిటిపై ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ప్రజా గొంతుక న్యూస్ మధిర స్టాఫ్ రిపోర్టర్ ఇరుగు పుల్లారావు నంద్రు భావన వెన్నెల ఇందువర్ష తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

ప్రజాగొంతుక న్యూస్/ 05 రాయికల్



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేటకు చెందిన బద్దినపల్లి గంగరాజం ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది అని పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బద్దినపల్లి గంగరాజం బుధవారం కుమ్మరి పెల్లి గ్రామంలో గల రైస్ మిల్ వద్ద ట్రాక్టర్ యొక్క ట్రాలీలో గల వడ్ల బస్తాలను దించుతుండగా అట్టి ట్రాక్టర్ యొక్క డ్రైవర్ అయిన రాజిరెడ్డి అనునతడు అట్టి ట్రాక్టర్ వెనుక ఉన్న మృతునికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా ట్రాక్టర్ను ముందుకు వెనుకకు నడపడం వల్ల అట్టి ట్రాక్టర్ ట్రాలీ మృతుని తలకు తగిలి తీవ్ర గాయం కాగా వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినాడని మృతుని యొక్క కొడుకు బద్దినపల్లి సంజీవ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది అని రాయికల్ ఎస్సై సుధీర్ రావు తెలిపారు.

# భూభారతితో సమస్యల పరిష్కారం...

–రాజోలి తహసిల్దార్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 5( ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం,

రాజోలి మండలం.. గ్రామాలలో భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి కీలకం కాను%శీ%దని రాజోలి తహసిల్దార్ రామ్మోహన్ పేర్కొన్నారు. రాజోలి మండల పరిధిలోని తూర్పు గార్లపాడు గ్రామంలో గురువారం తహసిల్దార్ రామ్మోహన్ అధ్యక్షతన భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామంలోని రైతుల సమస్యలు తెలుసుకొని ,పరిష్కార మార్గాలపై సూచనలు ఇచ్చారు. మండలంలో ఈనెల 20 తేది వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు కొనసాగుతుందన్నారు. భూ సమస్యలు ఉంటే సంబంధిత ఫారం నింపి అధికారులకు అందజేయాలని ఈ సందర్భంగా తహసిల్దార్ గ్రామస్తులకు సూచించారు .ఈ కార్యక్రమంలో.. తహసిల్దార్ రామ్మోహన్ , ఆర్ ఐ చంద్రకాంత్, తదితర అధికారులతో పాటు గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు.



# కొడుకు చేతిలో తండ్రి దారుణ హత్య

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ జూన్ 05





జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో తోట్ల ఎర్రన్న(65) యొక్క చిన్న కొడుకు నిందితుడు తోట్ల మల్లేష్, 26 సం అనునతడు గత కొంత కాలంగా మతి స్థిమితం సరిగా లేక మృతుని తో తరచుగా గొడవపడేవాడు అలాగే గురువారం ఉదయం మూడు నుండి ఆరు గంటల మధ్యలో మతిస్థిమితం సరిగా లేని మల్లేష్ తండ్రితో గొడవపడి గొడ్డలితో దాడి చేయగా తండ్రి ఎర్రయ్య తలకు మరియు కాళ్లకు తీవ్ర రక్త గాయాలు అయ్యి మరణించినాడని వారి కుల పెద్దమనిషి నాగుల గంగమల్లయ్య ఫిర్యాదు మేరకు రాయికల్ ఎస్సై సుధీర్ రావు కేసు నమోదు చేయగా జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై కృష్ణారెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు తెలపడం జరిగింది.

# మొక్కలు పెంచుదాం, భూమిని కాపాడుకుందాం



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 05 (ప్రజాగొంతుక) : గాలి,నీరు,నిప్పు,ఆకాశం,భూమి పంచభూతాలు,ప్రకృతిలో మనం బాధ్యతగా ఉంటే ప్రకృతి మనల్ని బాగా చూసుకుంటుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ అభిషేక్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిధిగా పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో వాతావరణ సమతుల్యత దెబ్బతినడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మానవ మనుగడకు చెట్లు ప్రధానమని, ప్రతి ఒక్కరూ ఉద్యమంలా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు రాజశేఖర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, లత,రోజా,నాయకులు సయ్యద్ గౌస్,సంఘ,దేవేందర్,అమన్,బాలరాజు సాగర్,సందీప్ ముదిరాజ్,నవీన్ ముదిరాజ్,నర్సింహ గౌడ్,టోనీ,విజయ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా, దత్తాత్రేయ స్వాముల స్థిర విగ్రహాల ప్రతిష్ట

శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ కరములచే స్థిర ప్రతిష్ట.
ప్రభుత్వ సలహాదారు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, భక్తులు .
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 05:



హిందూ ధర్మాన్ని దేశాన్ని కాపాడేది స్త్రీ మూర్తులేనని గుంటూరు విశ్వ గురుపీఠం పీఠాధిపతి విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ అన్నారు. శివంపేట మండలం గూడూరు గ్రామంలో అధునాతన అంగులతో నిర్మించిన షిరిడి సాయిబాబా, దత్తాత్రేయ స్వాముల యంత్ర, ఈ ప్రతిష్ట వేడుకల్లో భాగంగా గురువారం తెల్లవారుజామున 5 గంటలకు గవ్యాంత పూజలు, పీఠపూజలు, రత్నన్యాసము, సుముహూర్తం 7 గంటల 45 నిమిషాలకు యంత్రస్థాపనలు, బింబస్థాపనలు, శిఖరధ్వజ, సాయిబాబా, దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్టలు, అష్టబంధన, జీవన్యాసం, కుంభాభిషేకములు, మహా పూర్ణాహుతి, మహా దాశీర్వచనాలు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ సందర్భంగా విశ్వ గురు పీఠం పీఠాధిపతి విశ్వం జీ విశ్వ యోగి మహారాజ్ భక్తులకు పలు ప్రవచనాలు చేశారు. భక్తి, సేవలతో మానవులకు మేలు చేయాలి తప్ప కీడు చేయవద్దన్నారు. ఒక బటన్ నొక్కితే దేశము నాశనం అవుతుందని అంటున్నారు. కానీ సనాతన ధర్మమనే బటన్ నొక్కితే ప్రపంచవ్యాప్తంగా శాంతిని నెలకొల్పుతాం, ప్రపంచవ్యాప్తంగా జనాలకు మేలు జరగాలి, శాంతిని నెలకొల్పాలి, యుద్దాలతో, ఒకరిపై ఒకరు రాజకీయాలతో ఏమి సాధిస్తారని ఆయన ప్రశ్నించారు. శివకుమార్ గౌడ్ నిర్మించిన ఈ దేవాలయాలు దివ్యమైన విశ్వ క్షేత్రంగా విరాజిల్లుతాయన్నారు. శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులను ప్రముఖ వేద పండితులు వేద మంత్రాలతో వేద మహా ఆశీర్వాదం ఇచ్చారు. గురుపీఠంలో ప్రముఖుల పూజలు గూడూరు గ్రామ శివారులో నాభూ తో భవిష్యత్తు నా భవిష్యతి అనే విధంగా నిర్మితమైన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం, సాయిబాబా మూర్తి, యంత్ర ప్రతిష్టాపన మహోత్సవాలకు ప్రభుత్వ సలహాదారు హార్కర వేణుగోపాల్ దంపతులు, మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారి సింగయిపల్లి నర్సింగరావు దంపతులు, బిజెపి నాయకులు మురళి యాదవ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, మండల పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, లక్ష్మీకాంతం, తూప్రాన్ సీఐ రంగ కృష్ణ, మాధవరెడ్డిలు హాజరై దేవాలయంలో సాయిబాబా, దత్తాత్రేయ మహా స్వాముల దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎవరికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా, వచ్చిన ప్రముఖులకు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం పలుకుతూ, సన్మానాలు చేస్తూ, గురు పీఠం ట్రస్ట్ సభ్యులు రమణ గౌడ్ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఉన్నారు.



# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 05 (ప్రజాగొంతుక) :

మాదాపూర్, హాఫీజ్పేట్ డివిజన్ల పరిధిలోని మాతృ శ్రీ నగర్, జనప్రియ నగర్ ఫేస్ 2, రామ కృష్ణ నగర్, ప్రజాయ్ సిటీ కాలనీలలో రూ. 1 ఒక కోటి 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు, జగదీశ్వర్ గౌడ్, పూజిత జగదీశ్వర్ గౌడ్, జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, అత్యవసరం ఉన్న చోట, నిత్యం పొంగుతున్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని అన్నారు. కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. మంజూరైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వివరాలు

1. మాతృ శ్రీ నగర్ కాలనీ లో రూ..40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి నిర్మాణం పనులకు
2. జనప్రియ నగర్ ఫేస్ 2 కాలనీ లో రూ.85 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి నిర్మాణం పనులకు.
3.రామకృష్ణ నగర్, ప్రజాయ్ సిటీ కాలనీలలో రూ.35.లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారుల డిజిఎం అమీరుద్దీన్ నాయకులు కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మొక్కలు నాటాలి : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 05 (ప్రజాగొంతుక) :

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ తులిప్ కాలనీలో ఎమ్మెల్యే గాంధీ, డీసీ ప్రశాంతి, కార్పొరేటర్, హమీద్ పటేల్, తో కలిసి, మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో కనీసం ఒక్క మొక్క నాటి, పచ్చదనాన్ని పెంపొందించడంలో భాగస్వాములవ్వాలి. భవిష్యత్ తరాల కోసం శుభ్రమైన, స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలంటే పర్యావరణ పరిరక్షణ అత్యంత అవసరం అని అన్నారు. ఈ భూమి మీద నివసించే ప్రతి జీవికి మొక్కలే జీవనాధారం అని,మొక్కే శ్రీ రామ రక్షా అని,పర్యవరణాన్ని కాపాడుతే అది మనల్ని కాపాడుతుందని ,పర్యావరణ సమతుల్యత లోపిస్తే ఈ భూమి మీద జీవి మనుగడకే ప్రశ్నార్థకమని ,కావున మొక్కల పెంపకం అనేది చాల మంచి కార్యక్రమం అని,మొక్కలతో పుట్టుకతోనే మనం అనుబంధాన్ని కలిగి ఉన్నామని. మొక్కలను నాటి వాటిని వదిలివేయకుండా వాటి సంరక్షణ బాధ్యతలను తీసుకొని తల్లి పిల్లను పెంచి పోషించినట్టు మొక్కను వట వృక్షంలాగా పెంచి పోషించాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓహెచ్ శ్రీకాంత్ రెడ్డి ఎస్ ఆర్ పి భరత్, విద్యాసాగర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు కాలనీ వాసులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మొక్కలు నాడదాం చెట్లను కాపాడుదాం.క్రై క్యాపియన్

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎఫెక్ట్ సంస్థ సభ్యురాలు కే రాణి మాట్లాడుతూ చైల్డ్ రైట్స్ అండ్ యు ఒక భూమి ఒక పరిష్కారం అనే నినాదంతో మొక్కలు నాటుదాం చెట్లను కాపాడుదాం. అని పేరుతో రెండు రోజుల పర్యావరణ పరిరక్షణ క్యాంపెయిన్ను బుధవారం ప్రారంభించింది ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక తమిళనాడు అండమాన్ నికోబార్ దీవుల్లోని దాదాపు 100 గ్రామాల్లో 2000 మంది వరకు చిన్నారులతో జూన్ 4 5 తేదీల్లో ఈ క్యాంపైను చేపట్టింది సామాజిక పర్యావరణ పరిరక్షణ చర్యలను ముందుండి నడిపించేలా పిల్లలను కన్నడం చేయాలని ఈ రాష్ట్రంలోని తన ప్రాజెక్టుని తన ప్రాజెక్టు ప్రాంతాలలో బాలల సంఘాలు కిశోర బాలికల సంఘాలు లోని చిన్నారులు ఈ క్యాంపెను నిమగ్నమయ్యారు.పర్యావరణ విపత్తులు చిన్నారులపై పెను ప్రభావాల మీద క్రై సంస్థ వారు వివరించారు. ఏఫర్ట్ సంస్థ కే రాణి, బి ఉష, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిపి నాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీ పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు.




కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ సబ్సిడీ పథకం కింద 50 శాంతం ధరకు పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,గ్రామ మాజీ ఉప సర్పంచ్ చంద్రభూపల్ రావు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ పంటలను పండించేందుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను సబ్సిడీపై పొందే అవకాశం ప్రభుత్వం కల్పించిందని అన్నారు.పచ్చిరొట్ట విత్తనాలను 50 శాంతం ధరకు అందిస్తూ రైతులకు ఆదాయం మెరుగుపరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని తెలిపారు.రైతులు తమ పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జతపరిచి రైతు సేవ కేంద్రాల్లో ఈ విత్తనాలను సబ్సిడీ ధరకు కొనుగోలు చేయవచ్చునని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయని కృష్ణయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శర్పుద్దీన్,ఉపాధ్యక్షులు వేముల రాములు,సోషల్ మీడియా పడగల భాస్కర్,యూత్ అధ్యక్షులు ఉప్పు సోమలింగం,పార్టీ నాయకులు కిన్నరి కిష్టయ్య,సారా వెంకటయ్య,బోయిని బిచ్చయ్య, గొల్ల కృష్ణయ్య,చాపల నర్సి ములు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకి ఆర్థికసహాయంఅందించిన...

వడ్డేపల్లిసూరిబాబు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లావడ్డేపల్లిమున్సిపాలిటీ కేంద్రమైనశాంతినగర్ పట్టణంలోని ఏడవ వార్డు జమ్మలమడుగు కాలనీకి చెందిన కురువ నారాయణ కుమారుడు వెంకటేష్(40)గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ,బుదవారంచనిపోవడంతోఅలాగే వడ్డేపల్లిలోని ఆరవ వార్డుకు చెందిన బోయ సంజన్న(క్యాన్సర్,వ్యాధితో) కొంతకాలంగా బాధపడుతూచనిపోవడం జరిగింది.విషయం తెలుసుకున్న వడ్డేపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ ఆర్ ఎస్ కరుణ భర్తవడ్డేపల్లిసూరి బాబు మృతుల గృహాల కివెళ్లివారిభౌతికకాయాలకి పూలమాలలు వేసి నివాళు లర్పించి,వారికుటుంబాలసభ్యులకుతమ ప్రగాఢసానుభూతినీ తెలియజేసిన వడ్డేపల్లి సూరిబాబు.ఈ సందర్భంగా వడ్డేపల్లి సూరిబాబు,భౌతికకాయాల దహన ఖర్చుల నిమిత్తం,మృతులకుటుంబసభ్యులైనకురువనారాయణకు రూ 5000 రూపాయలు, మరియు మృతుడుబోయ.సంజన్న కుటుంబ సభ్యులకు రూ 5000లుతనచేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేసిన వడ్డేపల్లి సూరిబాబు.





# ఘనంగా బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు

## మహిపాల్ జన్మదిన వేడుకలు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాదన్న ఆశీస్సులతో,పార్టీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జన్మదిన వేడుకల కార్యక్రమంలో దిశా అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్ చౌహన్,సీనియర్ నాయకులు సిహెచ్ చంద్రలింగం,మోనాచారి,మండల ప్రధాన కార్యదర్శిలు సిహెచ్ హనుమంతు,పెరమళ్ళ వెంకటేష్, పోమాల నరేష్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చలివేంద్రం మహేష్,గిరిజన మోక్ష అధ్యక్షులు కాట్రావత్ మహేష్,మండల కోశాధికారి కాటన్ పల్లి ప్రవీణ్, గిరిజన మోర్చ నాయకులు రాజేందర్ నాయక్,శ్రీశైలం,కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షుడు వేపూరి గోపాల్,రాజేందర్ నాయక్,పెద్దంతారం బూత్ 117 అధ్యక్షుడు పెరమళ్ళ మొగులయ్య,రాఘవేందర్ చారి,పృథ్వీరాజ్ గౌడ్,కోస్గి శీను, శ్రీశైలం,శివ,సంత్, బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ప్రతిభా ఉపకార వేతనానికి ఇద్దరు విద్యార్థులు ఎంపిక...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 5 (ప్రజా గొంతుక ):



జాతీయ ప్రతిభ ఉపకార వేతన పథకానికి ( ఎన్ఎంఎంఎస్)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అమరావాయి గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. నేడు ప్రకటించిన ఎన్ . ఎం.ఎం.ఎస్. ఫలితాలయందు అమరవాయి పాఠశాలలో 8వ తరగతికి చెందిన మహేష్ మరియు నవీన్ కుమార్ అను



ఇద్దరువిద్యార్థులుఎంపికయ్యారు.వీరికి 9 వ తరగతి నుండి 12 వ తరగతి వరకు ప్రతి సంవత్సరం 12,000 రూపాయల ఉపకార వేతనం లభిస్తుంది. వీరి ఎంపిక పట్ల పాఠశాలప్రధానోపాధ్యాయులు నరేష్, అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మరియమ్మ, ఉపాద్యాయులు మరియు కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు.



### నూతన వధూవరులను ఆశీర్వదించిన

# పరిగి మాజీ ఎమ్మెల్యే

ప్రజాగొంతుక,చౌడాపూర్:వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,హరికృష్ణ,వికారాబాద్ జిల్లా అంబేద్కర్ సంఘాల నాయకులు సురేష్,వీరంపల్లి రాజు, పల్లె మౌని హనుమంతు,పెంటల చంద్రయ్య,పెంటల చెన్నయ్య,పెంటల శేఖర్,మైబు,లక్ష్మయ్య బంధుమిత్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

### ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన

# కల్లూరి అనిల్ రెడ్డి....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం డల్లాస్ లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం రజతోత్సవ వేడుకల్లో పాల్గొని తెలంగాణ విచ్చేసిన ఆరోగ్యదాత, విద్యాదాత అభివృద్ధి ప్రదాత,జనగామ ఎమ్మెల్యే శ్రీ.డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి శంషాబాద్ విమానాశ్రయంలో బచ్చన్నపేట మండల మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. శాలువాలు కప్పి, పుష్ప గుచ్ఛాలతో సత్కరించారు.వారి నాయకత్వంలో జనగామ ప్రాంతం అభివృద్ధి చెందిందని, ప్రజల ఆపదల కష్టాలు తీర్చే నాయకుడు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అని కొనియాడారు. ఈ సందర్భంగా అమెరికాలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన సభ విశేష స్పందన తెచ్చుకుందన్నారు. తెలంగాణ అభి వృద్ధి మార్గాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో ఇది మైలురాయిగా నిలిచిందనిపేర్కొన్నారు.




# ఉత్తమ పంచాయతీ కార్యదర్శి కి సన్మానం

ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా వికారాబాద్ జిల్లా చౌడాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి,ఇన్‌చార్జి ఎంపీవో రాజిరెడ్డి ని జిల్లా పంచాయతీ అధికారులు ఎంపిక చేశారు.ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిల చేతుల మీదుగా ఆయన ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు రాజిరెడ్డి ని శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రాము మాట్లాడుతూ చౌడాపూర్ గ్రామ పంచాయతీని అభివృద్ధి దిశగా నడిపిస్తూ ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ చౌడాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని అన్నారు.ఈ కార్యక్రమం లో రాజిరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ అవార్డు తన బాధ్యతలను మరింతగా పెంచిందని తెలిపారు.గ్రామ పంచాయతీల్లో అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య,రాములు,చిన్నయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు గోపాల్.నర్సింలు.మణికంఠ.సాయి.బొర్రా రమేష్ జంగయ్య.రాజు.రమేష్.తదితరులు పాల్గొన్నారు.



# పేకాట రాయుళ్ల ఆరుగురు అరెస్ట్ ఇద్దరు పరారీ

జూన్ 5 (ప్రజా గొంతుక న్యూస్) స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ధర్మసాగర్ గ్రామంలో పేకాట ఆడుతున్నారని ఆరుగురిని పట్టుకొని అరెస్టు చేసినట్టు సిఐ ప్రవీణ్ కుమార్ గురువారం తెలిపారు ధర్మసాగర్ గ్రామంలో పేకాటలాడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు పేకాట స్థావరంపై దాడులు చేసి ఆరుగురిని పట్టుకున్నారు మరొక ఇద్దరు పారిపోయినారు వారి యొక్క వివరాలు గాజ మురళి ధర్మసాగర్ ముప్పారపు రజనీకాంత్ ధర్మసాగర్ మొగిలిచర్ల రమేష్ ధర్మసాగర్ యాట శ్రీనివాస్ ధర్మసాగర్ మెడబోయిన పరశురాం ధర్మసాగర్ ల్యాగ నవీన్ ధర్మసాగర్ పారిపోయిన వారీ పేర్లు గాజ వెంకటేష్ ధర్మసాగర్ సురుగురి కమలాకర్ ధర్మసాగర్ వీరి వద్దనుండి పేకాట ముక్కలు మరియు 11,660/- రూపాయలు నగదు మరియు మూడు మొబైల్స్ స్వాధీనం చేసుకోవడం జరిగినది పేకాట పట్టుకోవడంలో ధర్మసాగర్ ఎస్ఐలు జానీ పాషా, నరసింహారావు మరియు సిబ్బంది నరేష్, సాయినాథ్, వేణు, దామోదర్ లు పాల్గొని పేకాట ఆడుతున్న వారిని పట్టుకోవడమైనది.




### శ్రీ గుర పీఠం దేవాలయాలను దర్శించుకున్న

# మైనపల్లి హనుమంతరావు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 5 :మెదక్ జిల్లా.శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో శ్రీ గురు పీఠంలో దత్తాత్రేయ మహాస్వామి, షిర్డీ సాయి బాబా విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, శివ్వంపేట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రముఖ సంఘ సేవ అవార్డు ప్రయత్నం గంగాధర్, వెంకట్ రెడ్డి,మన్నె శ్రీనివాస్,మహేష్ ఆంజనేయులు,తిరుపతి, నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ శక్తి కుట్టు మిషన్ కేంద్రాలను పర్యవేక్షించిన ఎంపీడీవో సోమలింగం



ప్రజాగొంతుక,చౌడాపూర్:మహిళా సాధికారతే లక్ష్యంగా స్వయం సహాయక సంఘాలకు అప్పగించిన ప్రభుత్వ స్కూల్ యూనిఫాంలు నాణ్యతగా కుట్టాలని మండల ఎంపీడీవో సోమలింగం సూచించారు.గురువారం రోజున చౌడాపూర్ లో మహిళ శక్తి కుట్టు మిషన్ కేంద్రాలను ఎంపీడీవో సోమలింగం పర్యవేక్షించించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పాఠశాల యూనిఫాం 92 % కుట్టు పనులు పూర్తి అయ్యాయి అని వివరించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సోమలింగం మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలకు చెందిన విద్యార్థుల యూనిఫామ్స్‌ను సకాలంలో తయారు చేసి అయా పాఠశాలకు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సూపర్డెంట్ రమేష్,సిసి అరుణ,మరియు మహిళా సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది